## శరీరంలో నులిపురుగులతోనే అనారోగ్యాల పాలు

- జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో వైద్యులు



మాట్లాడుతున్న మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరిష్

**ధర్మవరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

శరీరంలో నులిపురుగులు ఏర్పడడం వల్ల అనారోగ్యాల పాలవుతారని మంత్రి కార్యాలయ కార్యనిర్వాహకులు హరీష్ తెలిపారు. మంగళవారం ఉదయం పట్టణంలోని బిఎస్ఆర్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరిష్ మాట్లాడుతూ.. నులిపురుగులు సాధారణంగా గెస్ట్రోఇంటెస్టినల్ ప్యారాసైట్స్ లేదా ఇంటెస్టినల్ ప్యారాసైట్స్‌తో సంబంధం ఉంటాయని, ఇవి ఆహారంలో నీటిలో లేదా ప్రత్యక్ష పరిసరాల్లో ప్రవేశించి కడుపులో జీవిస్తాయన్నారు. అందుకే చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, ఆహారం తీసుకునే ముందు, తరువాత చేతులు భాగా శుభ్రం చేసుకోవడం పాటిటంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, పాఠశాల యాజమాన్యం, బిజెపి నాయకులు డి.చెర్లోపల్లి నారాయణస్వామి, బత్తలపల్లి మండల కన్వీనర్ వీరనారప్ప, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, జింకా చంద్రశేఖర్, బిల్లే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో స్వచ్ఛ ర్యాలీ




ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఉన్నత పాఠశాలలో ఎన్డీయే కూటమి సభ్యులు స్వచ్ఛతహి-2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, బిజెపి నాయకులు గంగలకుంట గోపాల్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి చంద్రమోహన్, బిజెపి మండల నాయకులు పోతులయ్య, గణేష్, మురళీగౌడ్, భాస్కర్‌గౌడ్, పక్కీరా రెడ్డి తదితరులు పాల్గొని మోదీ చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జన సేన నాయకులు ఇంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు. వీరితోపాటు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, చెత్త సేకరణ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**తాడిమర్రి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని మంగళవారం బిజెపి కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నరేంద్రమోదీ కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేసి విద్యార్థులకు పాల్గొన్న వారికి పంచి పెట్టారు. ప్రధాన మంత్రి చేస్తున్న పలు కార్యక్రమాలను బిజెపి నాయకులు వివరించారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా స్వచ్ఛతహి సేవా కార్యక్రమం




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి పిలుపు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంగల కుంట గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలోనూ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ఆయా గృహాల వద్ద పరిశు భ్రతను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పక్కీరా రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడలపై అవగాహన పెంచాలి




మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసులు

**రామగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వ్యాయామ ఉపాధ్యాయులు విద్యారు ్థలకు క్రీడలపై అవగాహన పెంచాలని ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం రామగిరి ఉన్నత పాఠశాలలో రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల వ్యాయామ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మోరల్ వాల్యూస్, యోగా, చెస్, కబడ్డీ తదితర వాటిపై ఆసక్తి పెంపొందించాలన్నారు. హెచ్‌ఎం ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులుక్రమశిక్షణతో ఉండాలని స్వచ్ఛత శుభ్రత, పరిశుభ్రత గురించి తెలియజేశారు. పిడి కోటప్ప మాట్లాడుతూ.. ఫిజికల్ పిట్‌నెస్ గురించి కేలో ఇండియా బ్యాటరీ టెస్టులో భాగంగా విద్యార్థులకు ఎలా కొలతలు తీయాలి అన్న వాటి గురించి తెలియజేశారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న తలారి రంగయ్య



కార్యక్రమంలో పాల్గొన్న తలారి రంగయ్య

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని పిల్లలపల్లి గ్రామానికి చెందిన వైసీపి కార్యకర్త అంజి కుమారుడు కేశఖండన కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హాజరైన కళ్యాణదుర్గం వైసీపి సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొన్నారు. అనంతరం మహదేవప్ప, గంగాధరప్ప అహ్వానం మేరకు మారెమ్మ జాతరలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తలారి రంగయ్య అంజి కుమారుని అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోయ తిప్పేస్వామి, ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిఫల్ ఛైర్మెన్ రాజ్‌కుమార్, కన్వినర్ బసవరాజు, కరణం రాహుల్, సర్పంచ్ గోవిందప్ప, ఎర్రంపల్లి క్రిష్ణమూర్తి, మాజి సర్పంచ్ పాలవెంకటాపురం నరసింహులు, బిక్కిహరి, కౌన్సిలర్ హరి, హనుమంత రాయుడు, నూతిమడుగు సర్పంచ్ రాజ్‌గోపాల్, కోనాపురం వెంకి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**బెలుగుప్ప, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో కాలవ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ కార్తిక్ కుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో నులిపురుగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఎంఓ రవికుమార్ హాజరైన మాట్లాడుతూ.. నులిపురుగులు ఎందుకు ఏర్పడుతాయి, ఎలా వ్యాప్తి చెందుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు ఆల్‌బెండజోల్ ట్యాబ్లెట్లను వేశారు. పిల్లలకు ఆరోగ్య వంతమైన జీవితం అందించడం తల్లిదండ్రుల కర్తవ్యమని, పిల్లలకు పోషకాహారం, రక్తహీనతను తగ్గించాలని తెలియజేశారు. ప్రతి పిల్ల వానికి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు నులిపురుగుల మందు బిల్లలను అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా రవినేపల్లి గ్రామంలో కూడా డిపిఎంఓ రవిశంకర్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. దాని ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, ఎంపిహెచ్ఇఓ విజయ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ నారాయణస్వామి, అజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు కిష్టప్ప, ఎఎన్ఎం సోమక్క, ఈశ్వరమ్మ, ఆశావర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్వచ్ఛతహీ సేవ కార్యక్రమం



మాట్లాడుతున్న తహశీల్దారు షర్మిల

**బెలుగుప్ప, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఇఆర్‌డిఓ మాధవరెడ్డి కెజిబివి విద్యార్థులు స్వచ్ఛతహీ సేవా ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్‌లో మానవ హారం ఏర్పాటు చేసి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు షర్మిల మాట్లాడుతూ.. మన పరిసరాలు, మన గ్రామం, మండలం శుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛతా షెడ్డుల్లో వేయాలని తెలిపారు. మన స్వభావం, మన సంస్కారంలో కూడా మార్పు రావాలని విద్యార్థులకు తెలియజేశారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో ఉండే ఈ పరిసరాలలో ఈ స్వచ్ఛభారత్ కార్మికులు మురికి నీటిపై బ్లీచింగ్ లాంటివి చల్లాలని, దీనిని ఈ రోజు జాతీయ స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాన్ని అక్టోబర్ 2వ తేది వరకు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాలీబాయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దతిప్పయ్య, మల్లికార్జున, రాధకృష్ణ, పంచాయితీ కార్యదర్శి వెంకటేషులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పులకుంట హైస్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్ల వైద్యఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ రాయదుర్గం ఎంఈఓ నాగమణి స్కూల్ ఇన్‌చార్జ్ విద్యా ఆధ్వర్యంలో మీకు తెలుసా? ఐఈసి ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్ రెండు నెలలు, అవేర్నెస్‌లో భాగంగా ప్రోగ్రామ్‌లో విద్యార్థులు, తదితరులను ఉద్దేశించి హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయ వ్యాధి, సంబంధం గుర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్సగ ఉరించి ఏక్ట్ 2017, ఏఆర్‌టి మందులు, ఏపిఎస్ఏసిఎస్ ఏపిపి టోల్‌ప్రీ నెంబర్ 1097గుర్చి తెలలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మేనేజర్ నీలకంఠ, ఎంఈఓ నాగమణి, హెడ్‌మాస్టర్ ఇన్‌చార్జ్ విద్యా, స్కూల్ స్టాఫ్ మరియు మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, ఔట్రీచ్ వర్కర్, పీర్ ఎడ్యుకేటర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 20వ తేదీని ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశ్రఫ్ అలీ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్‌రాజ్ తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు మొబైల్ నంబర్ 7018 00115కు సంప్రదించాలని వివరించారు.

## పల్లెనిద్రలకు పిలుపునిచ్చిన సిపిఐ నాయకులు



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

రైతుల సమస్యలను తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో సిపిఐ నాయకులు పల్లెనిద్రలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి రాముఠాయల్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యకమానికి ఆ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, పార్టీని బలోపేతం చేయడానికి పల్లెనిద్రలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు వారు పేర్కొన్నారు. అంతకుమునుపు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యర్శి సీతారాంఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రామాంజినేయులుయాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు గురుస్వామి, దండు గోవిందు, సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నెలగొండలో స్వచ్ఛతా హీ సేవా కార్యకమం

**గుంతకల్లు. సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం

మండలంలోని నెలగొండ గ్రామంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవి, ఎంపిడిఓ శ్రీకాంత్‌చౌదరి, సర్పంచు పాటిల్ భాగ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయక్, ఉపాధి హామీ ఏపిఓ కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవపై ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

**రామగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రం రామగిరిలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మండల పరిషత్ సిబ్బందితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ హారం ఏర్పాటు చేసి స్వచ్ఛతా, పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై నినాదాలు చేయించి ప్రతిజ్ఞ చేయించారు. వీటిపై టివిల ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రాధాకృష్ణ, ఏఓ వెంకటేశ్వర ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాసులు, సర్పంచు నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన అనంత పద్మనాభస్వామి వ్రతం వేడుకలు

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోని పూజారి స్వగృహంలో అనంత పద్మనాభస్వామి వ్రతమును ఆర్య వైశ్యులు, భక్తాదులు, దంపతులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అనంత పద్మనాభ స్వామి ఉత్సవ విగ్రహానికి వివిధ పూజలతోపాటు ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని వివిధ పూలతోపాటు అనంత పద్మనాభ స్వామి వ్రతం యొక్క కథను కూడా అర్చకులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ ఆర్యవైశ్య యువజన, ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి, వివిధ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రధాని నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణం లోని కోదండరామస్వామి దేవాలయంలో బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడి పేరు మీద అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు వడ్డే రమేష్, ప్రధాన కార్యదర్శి జె.సి వెంకటేశ్వర్లు, ఓబిసి రాష్ట్ర మోర్చా కార్యవర్గసభ్యులు జిఎం మహేష్, నాయకులు దాసరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు ఈకెవైసి చేయించుకోండి

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఖరీఫ్-2024 పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు ఈకెవైసి చేయించుకోవాలని ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం ఏలుకుంట్ల, నేలకోట, మల్లాకాల్వ గ్రామాలలో ఆయన పంట నమోదు కార్యక్రమం, ఈకెవైసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం మండల వ్యాప్తంగా 6,125 మంది రైతులకు పంట నమోదు అర్హత గలరని వాందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

## బాలికల భద్రత సామాజిక బాధ్యత

**కంబదూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌డిటి మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికలను రక్షిద్దాం-బాలికలను చదవిద్దాం అనే కార్యక్రమం ఆర్ డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్టు మహిళా శిశు అభివృద్ధి పథకం అధికారిని సిడిపిఓ వనజ అక్కమ్మ హాజరై మాట్లాడుతూ.. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఈనెల 1వ తేది నుంచి 30వ తేది వరకు పౌష్టికాహార మసోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజ, ఉపాధ్యాయులు మోహన్, శోభరాణి, హనుమంత రాయుడు, విశ్వనాథ్, మల్లికార్జున, రవి, విఆర్ఓ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

## రూపానాయక్ తండాలో కొనసాగుతున్న తీజ్ పండుగ వేడుకలు



మట్టి బట్టల్లో గోదుమలు వేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల పరిధిలోని రూపానాయక్ తండాలో హరియాలీ తీజ్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బద్దంగా జరుగుతున్నాయి. రెండవ రోజు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు మొదటి రోజు వెదురు బుట్టల్లో సేకరించిన మట్టిలో గోదుమలు వేశారు. పండుగ చివరి రోజు నాటికి బుట్టల్లో గోదుమ మొలకలువచ్చి పచ్చగా మారితే తండాలు పాడి పంటలతో పచ్చగా ఉంటాయని అనాధిగా వస్తున్న నమ్మకం మేరకు కార్యక్రమం కొనసాగింది. అంతకు ముందు బంజారాల ఆరాధ్య దైవాలైన సేవాలాల్ మహారాజ్, సామాసంగ్ మహారాజ్‌కు పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా 24న డమోడి, 25న గణగోర్, 26న తీజ్ పండుగ, నిమజ్జన కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం పెద్దలు కేశవనాయక్, దాసునాయక్, మాజీ జెడ్పీటీసీ తులసినాయక్, సుబ్రమణ్యంనాయక్, ఉమాపతి నాయక్, ఉదానాయక్ అలానాయక్, నరసన్ననాయక్, రూపానాయక్, లక్కనాయక్, లక్ష్మనాయక్ హనుమనాయక్ మహిళా సంఘం ప్రతినిధి సత్యభామబాయి తదితరులు పాల్గొన్నారు.

## కేటియస్‌లో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామ మూర్తి సూక్ష్మజీవ శాస్త్ర విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రకృతి అంతటా విస్తరించిన సూక్ష్మ జీవుల ప్రభావం కారణంగా ప్రాణుల మనుగడ జరుగుతున్నదని, సూక్ష్మజీవుల దినోత్సవ ప్రాధాన్యతను తెలుసుకోవాలని, వ్యవసాయ పర్యావరణ, ఆరోగ్యం మరియు పరిశ్రమల రంగాల్లో సూక్ష్మజీవ శ్రాస్త అధ్యాపకుడు గోవర్ధన్ మాట్లాడుతూ సూక్ష్మజీవులు మనం పుట్టినప్పటి నుంచి మరణించేదాకా మనతోనే సహజీవనం చేసి మనమల్ని రక్షిస్తాయని, మనకి మంచి చేసే సూక్ష్మజీవులు ఎన్నో రకాలుగా ఉంటాయని వాటిపైన ఇంకా ఎన్నో పరిశోధనలు జరగాలని విద్యార్థినీ, విద్యార్థులకు కూడా ఈ విషయపరంగా పరిశోనల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ కే.లక్ష్మినారాయణ, ఫరీసా, బాలానరసింహులు, బాబు, విజయ్‌కుమార్, గురుమూర్తి, వినోద్, చంద్రశేఖర్, మల్లికార్జున్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసరున్న డి.నారాయణ, జి.కోదండరాములు, సి.నాగప్ప, సూక్ష్మజీవశాస్త్ర అధ్యాయన విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మంగళవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రశస్తకుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడుకొని చేతులను సక్రమంగా శుభ్రం చేసుకోకపోవడంవల్ల వివిధ రకాలైన పురుగులు కడుపులోకి చేరి డయోరియా డిసెంట్రీ కడుపునొప్పి, రక్తహీనత వంటి రుగ్మతలతో బాధపడుతారన్నారు. దీనివల్ల శరీరం అలసిపోయి, తెలివి మందగిస్తుందన్నారు. ఆరుబయట మల విసర్జన మానివేయాలని, ఆటల తరువాత, భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, గోర్లను కత్తిరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ హిమబిందు, ఆరోగ్య కార్యకర్త రఘు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా హారుణ్‌రషీద్

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా హారుణ్‌రషీద్ ఎన్నికయ్యారు. పట్టంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన నియోజకవర్గ మహాసభ అనంతరం జిల్లా అధ్యక్షుడు రమణయ్య నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా రాజు, లెనిన్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా తగ్గుపర్తి చందు, సహాయ కార్యదర్శులుగా నవీన్, రాజేష్, అభిషేక్, చరణ్‌కుమార్, కోశాధికారిగా రాజుతోపాటు 21 మంది కార్యవర్గ సభ్యులు, 43 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నూతన అధ్యక్షుడు హారుణ్‌రషీద్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి విద్యారంగ సమస్యల కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తానన్నారు.

## జరుట్ల రాంపురంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల పరిధిలోని జరుట్ల రాంపురం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ తిరుపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ అవగాహన ర్యాలీ జరిగింది. స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో పట్టణంలో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించి మన పరిసరాలను, మన వీధులను, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతీజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపాల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండి అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పావగడ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న స్థానిక ఎమ్మెల్యే హెచ్.వెంకటేష్

**పావగడ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

పావగడ నియోజకవర్గం సమగ్ర అభివృద్దే లక్ష్యంగా క ృషి చేస్తానని స్థానిక హెచ్‌వి.వెంకటేష్ తెలిపారు. మంగళవారం తాలూకాలోని వదనకల్లు గ్రామ పంచాయితీలోని లింగదహళ్ళి గ్రామంలో 1.65 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తారన్నట్లు తెలిపారు. తాలూకాలోని అన్ని గ్రామ పంచాయితీలోనూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పావగడ చెళికెర రోడ్డు అభివృద్ధికి 10 కోట్లు రూపాయలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పంచాయితీ మెంబర్ పాపన్న, వదనకల్లు గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీరామ, సణ్ణరామిరెడ్డి, దివాకర్, మదన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

08ATP17_08ATP17.qxd 17-09-2024 PM 11:38 Page 1



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



విశ్వకర్మ చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఉంచి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో మంగళవారం విశ్వకర్మ జయంతి ఘనంగా జరిగింది. విశ్వబ్రాహ్మణులు స్థానిక మల్లేశ్వరస్వామి దేవస్థానంవద్దగల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా ముస్తాబు చేసిన ట్రాక్టర్‌లో విశ్వకర్మ భారీ చిత్రపటాన్ని కొలువుదీర్చి మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య ప్రధాన వీధుల గుండా ఈశ్వరమ్మ ఆలయం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ దివ్యశిల్పి అని ఆయన స్వయంభూ ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారన్నారు. పురాణాల ప్రకారం ఎన్నో పట్టణాలను నాగులు యుగాలలో నిర్మించారని సత్యయుగంలో దేవతల కోసం స్వర్గలోకం, త్రేతాయుగంలో శివుని కోసం సువర్ణలంకను, ద్వాపర యుగంలో కృష్ణుడి కోసం ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివశించడానికి మయసభలను నిర్మించారన్నారు.

**ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో...** పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం విశ్వకర్మ జయంతిను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించి విద్యార్థులకు విశ్వకర్మ గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు, కార్యాలయ పర్యవేక్షకురాలు మెహబూబీ, సహాయ శిక్షణ అధికారులు దుర్గప్రసాద్, మురళీకృష్ణ, రామాంజినేయులు చంద్రశేఖర్, శ్రీరేఖ తదితరులు పాల్గొన్నారు.

## మన పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత

ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



చీపుర్లుపట్టి రోడ్లు ఊడ్చుతున్న అధికారులు

మన పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవడం మన బాధ్యతని ఈఓఆర్‌డీ పి.చంద్ర మౌళి, మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వి.జయరాములు అన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన వీధుల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు అవగాహన ర్యాలీ నిర్వహించి క్లాక్ టవర్ కూడలిలో చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, ఏఓ వి.జయరాములు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప, మేజర్ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ యం.జయప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహీ సేవా ప్రోగ్రాం ర్యాలీ



మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కనగానపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ విద్యార్థులచే అధికారులు గ్రామ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాగలకట్ట వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిడిఓ అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు భాగంగా గ్రామాలు పరిశుభ్రంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఇది ప్రతి ఒక్కరు అలాగే త్రపి గ్రామము స్వచ్ఛత కలిగిఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గిరక నాగన్న, అబ్బాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరికి నష్టపరిహారం అందజేత



గొర్రెల కాపరికి చెక్ అందజేస్తున్న అటవీ శాఖ అధికారులు

కనగానపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలపరిధిలోని వేపకుంట గ్రామానికి చెంది డి.ఈశ్వరయ్య గత సంవత్సరం జులై నెలలో గొర్రెలను మేపుతుండగా చిరుతపులి దాడి చేసి తొమ్మిది గొర్రె పిల్లలను చంపడం జరిగింది. వాటిని భద్రపురం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గౌతమి, పశువైద్యాధికారి పరిశీలించి పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగింది. అందుకు నష్ట పరిహారంగా ప్రభుత్వం నుంచి 36వేల రూపాయలు పరిహ్వారం మంజూరైంది. సంబంధిత చెక్కును పెనుకొండ రేంజ్‌కార్యాలయంలో మంగళవారం పెనుకొండ సబ్ డిఎఫ్ఓ జిబి.ఆనంద్ బాధిత గొర్రెల కాపరి డి.ఈశ్వరయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఇకె.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ రేంజ్ అధికారి జి.శివరాం పెనుకొండ ఫారెస్ట్ సెలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతోనే విద్యార్థులకు ఆరోగ్యం

కనగానపల్లి, సెపెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మంగళవారం ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెల్త్ సిబ్బంది మాట్లాడుతూ.. నులిపురుగులు నివారణతో విద్యార్థులు ఆరోగ్యంగానూ ఉల్లాసంగా ఉంటారని ప్రతి ఒక్కరూ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని వైద్య సిబ్బంది తెలిపారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రశాంతి అంగన్‌వాడీ సెంటర్ వెళ్లి అంగన్‌వాడీ పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ఆవాస్ యోజన క్రింద ఇంటి తాళాలు అందజేత



ప్రధాని కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షిస్తున్న దృశ్యం

పుట్టపర్తి , సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా ఇళ్ళు నిర్మించుకున్న లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూ రెడ్డిలు ఇంటి తాళాలను అందించారు. మంగళవార ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడకగా జరిగని కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్‌తో పాటు పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, హౌసింగ్ పిడి వెంకటనారాయణ, మున్సిపల్ కమీషనర్ ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు. పిఎంఎవై అర్బన్ పథకం క్రింద పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు సంబంధించి ఎ.తులసి, 5వ వార్డు పల్లవి, 14వ వార్డు సరస్వతి, 15వ వార్డు శాంతమ్మ బాయ్, 4వ వార్డు సుగుణమ్మ, 8వ వార్డు పద్మావతి, నాగమణి, 6వ వార్డుసు మబాయ్, 11వ వార్డుకు సంబంధించి ఎస్.అమీన ఇంటి నిర్మాణాలను పూర్తీ చేయడం వారికి ఇళ్ళ తాళాలు అందించారు. ఈ సందర్భంగా త్వరితగతిన ఇళ్ళు పూర్తిచేసుకున్నందుకు వారిని కలెక్టర్, ఎమ్మెల్యేలు అభినందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, మున్సిపాలిటీ, మెప్మా, టిడ్కో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహీ సేవాపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అగళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంపై అగళి ఉన్నత పాఠశాల విద్యార్థినులచే అగళి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించడంతోపాటు అగళి బస్టాండ్ ప్రాంతంలో మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛతపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, వారానికోసారి డ్రైడే పాటించాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయించడంతోపాటు చెత్తా చెదారాన్ని ఒక చోటుకు వేసి పంచాయితీ వారు ఏర్పాటు చేసిన వాహనంలో వేయాలని తెలిపారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటివి సోకుతాయని, దోమల నివారణకు కలిసి కట్టుగా చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమణ, నాయకులు శ్రీనివాస్, రాజన్న, కరియప్ప, ఎంపిడిఓ రవి ప్రసాద్, భూతరాజు, శివన్న, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతం



కంటి వైద్య శిభిరానికి హాజరైన రోగులు

అగళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి జిల్లా ఉన్నతపాఠశాల ఆవరణంలో ఆర్డిటి కమ్యునిటీ బిల్డింగ్‌లో శంకర్ ఆసుపత్రి బెంగళూరు వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిభిరం పరీక్షలు జరిగాయి. జడ్పిటిసి ఉమేష్, కంటి వైద్య శిభిరానికి వచ్చిన రోగులకు భోజనం, అన్ని వసతులను ఏర్పాటు చేశారు. దాదాపు 120 మంది రోగులకు పరీక్షలు నిర్వహించగా 92 మందికి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు నిర్ధారించారు. నిర్ధారించిన రోగులను శంకర్ ఆసుపత్రివారు బస్సులో బెంగుళూరు ఆసుపత్రికి కంటి ఆపరేషన్ కోసం వారిని తరలించారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఈ శిభిరాన్ని నిర్వహించారు.

## ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



పారిశుద్ధ్య కార్మికులకు వైద్య సేవ నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం మంగళవారం అమరాపురంలో ఎంపిడిఓ భాస్కర్, గ్రామ కార్యదర్శి భాస్కర్ సమక్షంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు కొనసాగుతుందన్నారు. మండలంలోని వలస, అగ్రహారం గ్రామ పంచాయతీల్లో స్థానిక గ్రామ కార్యదర్శి ఈరన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, ప్రజల సమక్షంలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత హీ సేవా పట్ల నినాదాలు చేశారు. తమ్మడేపల్లిలో గ్రామ కార్యదర్శి మనోహర్‌శర్మ, హేమావతిలో గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు, మద్దనకుంటలో గ్రామ కార్యదర్శి జీవన్, హాలుకూరులో గ్రామ కార్యదర్శి మహేష్‌బాబు ఆధ్వర్యంలో, అదేవిధంగా నిద్రగట్ట, కేశవరం, ఆలదపల్లి, బసవనపల్లి, గ్రామ పంచాయతీల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని నరసాపురం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల, అంగన్‌వాడి సెంటర్ల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు డివార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## భారత్‌కు వెలుగు నిచ్చింది విశ్వగురువు మోడీనే



కేక్ కట్ చేస్తున్న జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి

గోరంట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీసత్యసాయి జిల్లా భారతీయ యువమోర్చా గోరంట్ల మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని చేనేత కార్మికుల నివాసం ముందు చౌడేశ్వరికాలనీలోని వినాయకుని ఆలయం వద్ద మంగళవారం ఘనంగా నరేంద్రమోడి జన్మదిన వేడుకలను నిర్వహించారు. బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవితేజరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ చిత్రపటంలో భారతదేశాన్ని మూడవ స్థానంలో నిలిపిన విశ్వగురువు నరేంద్రమోడి అని ఆయన కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, జిల్లా కార్యదర్శి హరీష్, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, యువమోర్చా మండల అధ్యక్షులు కొర్రు ఆంజనేయులు, కాటేపల్లి నరేష్, రాష్ట్ర నాయకులు ముంతాజమ్మ, సురేష్, విజయ్, బండి శ్రీనివాసులు, కర్ణ వెంకీ, మంజు, భజంత్రి శంకర్, నవీన్, విజయ్, తేజ, వెంకటేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంపై ర్యాలీ

- ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, ఎంఇఓ గోపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై మంగళవారం ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, ఎంఇఓ గోపాల్ ఆధ్వర్యంలో గోరంట్లలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలికల ప్రభుత్వ హైస్కూల్ నుండి విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తూ బస్టాండ్ చేరుకుని మానవహారం నిర్వహించి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జిల్లా నాయకులు బొట్టు శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, తుకారాం, లక్ష్మీనరసు, డాక్టర్ శృతి, ఎఎన్‌ఎంలు, సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు కడుపు నింపిన మోడీ జన్మదినం



అనాధాశ్రమంలో అన్నదానం చేస్తున్న బిజెపి నాయకులు

గోరంట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదినం పురస్కరించుకుని గోరంట్ల బిజెపి నాయకులు అన్నదానంతో అనాధల కడుపు నింపి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో గోరంట్ల మండలంలోని చింతమానుపల్లి సమీపంలో వున్న మంజులమ్మ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, శంకర్, షబ్బీర్, కాచర్ల హరీష్, లక్ష్మీపతి, రామాంజినమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై పిల్లలకు మాత్రలు పంపిణీ



కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

గోరంట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఎంఆర్‌సి స్కూల్ ఆవరణలో మండల ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, గోరంట్ల వైద్యాధికారి డాక్టర్ శృతి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నివారణలో భాగంగా మంగళవారం ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మంగళవారం రాని పిల్లలకు ఈ నెల 25వతేదీన తిరిగి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 13800 మంది పిల్లలు వుండగా వీరిలో 13300 మంది పిల్లలకు మాత్రలు మింగించడం జరిగిందన్నారు. అలాగే హాస్టల్‌లో ప్రిన్సిపాల్ విజయకుమార్ ఆధ్వర్యంలో 205 మంది బాలికల్లో 187 మందికి మాత్రలు మింగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్రమోడి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

లేపాక్షి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో బిజెపి, జనసేన నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ పరిరక్షణకు ఉద్భవించిన వ్యక్తి నరేంద్రమోడి అన్నారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో వుండాలని భారతదేశాన్ని మరింత సమర్థవంతంగా పరిపాలించి ప్రజాభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాబు, ప్రసాద్, సాయిగౌడ్, జనసేన మండల కన్వీనర్ బాలాజీగౌడ్, నిరగంటి ఆంజినేయులు, హరీష్, శ్రీనివాసులు, మని, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరప్రాంతాలను శుభ్రంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు...

కణేకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

కణేకల్లు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం కణేకల్లులో మంగళవారం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం పేరుతో 14రోజులు పాటు ప్రతి రోజు ఒక కార్యక్రమం జరుపుతున్నారు. మంగళవారం శుభ్రత పరిశుభ్రత గురించి గ్రామ సర్పంచ్ ఫారెక్స్ నిర్మల మాట్లాడారు. కణేకల్లు బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ నందు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత కార్యక్రమం గురించి విద్యార్థులచే సేవ ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు హెల్త్ చెకప్ చేయడం నిర్వహించారు. ప్రతి రోజు 14రోజుల పాటు శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో మరియు మండల జిల్లా రాష్ట్ర పరిధిలో నిర్వహిస్తామని తెలి పారు. ఇందులో గ్రామ సర్పంచ్ నిర్మల ఫ్లోరెన్స్ సోమన్న పంచాయితీ ఇన్ చార్జ్ కార్యదర్శి కుమార్ సచివాలయం సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు గర్ల్స్ స్కూల్ విద్యార్థులు, సచివాలయం కార్యదర్శిలు ఓబుళపతి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న అధికారులు...

కణేకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

నేడు మనం నాటుతున్న చిన్న మొక్కలే రాబోయే తరాలకు ప్రాణవాయువుగా పనిచేస్తాయని ట్రెజరీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి చల్లా కిషోర్ చౌదరి అన్నారు. కణేకల్లు మండలప్రజా పరిషత్ ఆవరణలో మంగళవారం ఎన్ఆర్‌జిఎస్ ఉపాధి హామీ ఏపిఓ సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో ప్లాంట్ ఫర్ మదర్, అన్న కార్యక్రమం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం ఆవరణమంతా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, ట్రెజరీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి చల్లా కిషోర్‌చౌదరి, ఎంపిడిఓ సీనియర్ అసిస్టెంట్ హనుమంతప్ప, కురుబ నాగరాజు, రమణ, పంచాయితీ కార్యదర్శులు గంగాధర్, సురేష్, టైపిస్ట్ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది కొరత తీర్చండి



మంగళగిరిలో డీజీపీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో స్బింది కొరత తీవ్రంగా ఉందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావుకి విజ్ఞప్తి చేశారు. ఆయన మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీ తిరుమాలరావుని కలిశారు. సిబ్బంది కొరత వల్ల పోలీసులు విపరీతమైన పనిభారాన్ని భరించాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా కర్ణాటక సరిహద్దులో ఉన్న రాయదుర్గం నియోజకవర్గంలో ఐదు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్ల కొరత అధికంగా ఉందన్నారు. ఫలితంగా సరిహద్దు నిఘాతో పాటు ఇతర పోలీసు కార్యక్రమాలకు ఇబ్బందిగా మారిందన్నారు. పోలీసు సిబ్బంది కొరతను తీర్చడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసుబాస్‌ను కోరారు.

## దోమల నివారణపై అవగాహన ర్యాలీ



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విడపనకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని గడేకల్లు గ్రామంలో పి.కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మలేరియా దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి అధ్యక్షతన ఆరోగ్య సిబ్బంది, ఆశాలు మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దోమల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. దోమతెరలు వాడాలన్నారు. జ్వరాలు వస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఎంఎల్‌హెచ్‌పి తిరుపాల్‌నాయక్, గడేకల్ ఎఎన్ఎం ఎస్.సుగుణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన టిడిపి నాయకులు



మంత్రితో టిడిపి నాయకులు

విడపనకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

విడపనకల్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బిడి చిన్నమారయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వజన ఆసుపత్రిలో కుష్టు వ్యాధి గ్రస్తులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని కుష్టు వ్యాధి విభాగం ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని టెంపరరీ హాస్పిటలైజేషన్ వార్డులోకుష్టు వ్యాధి వల్ల అంగవైక ల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు (సర్జరీ) నిర్వహించుట కొరకు స్క్రీనింగ్ పరీక్షలు పలమనేరు ఏమాస్ ఆసుపత్రి వారి ద్వారా నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ క్యాంపుకు 19 మంది అంగ వికలాంగులు రాగ వీరిలో 5 మందికి సర్జరీ చేయడానికి సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కుష్టు ఎయిడ్స్, క్షయ అధికారి డా.అనుపమ జేమ్స్ తెలిపారు. ఈ శస్త్ర చికిత్స క్యాంపులు జిల్లాలో మరిన్ని నిర్వహించడం జరుగుతుందని 18న కళ్యాణ దుర్గం, 19న ఉరవకొండ, గుంతకల్ ఆసుపత్రుల్లో, 20న గుత్తి ఆసుపత్రిలో, 21న తాడిపత్రి ఆసుపత్రిలో, నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున కుష్టు వ్యాధి వల్ల అంగవైకల్యం కలిగిన వారు ఈ క్యాంపులను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో డా.గంగాధర్‌రెడ్డి, డా.శివారెడ్డి, పలమనేరు ఏమాస్ ఆసుపత్రి ఫిజియోథెరపిస్టు జాన్ పీటర్, కుష్టు విభాగం సిబ్బంది నాగన్న, పారామెడికల్ ఆఫీసర్ సత్య నారాయణ, హెల్త్ ఎడ్యు కేషన్ ఆఫీసర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# భద్రా చలంలో అన్నదానం నిర్వహించిన దేవా నరేష్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం నగరానికి చెందిన దేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు దేవ నరేష్ మంగళవారం భద్ర చలంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రా చలంలో కొలువైన భద్రాద్రి సీతారామస్వామి దేవాలయం సందర్శించి భద్రాద్రి రామున్ని దర్శించుకున్నారు. ప్రపంచ శాంతి కోసం అమెరికాలోని భద్రాద్రి రామయ్య ఆలయ నిర్మాణ ధర్మకర్త అర్చక పద్మనాభాచార్యులు సంపూర్ణ ఖగోళ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని చివరి ఘట్టమైన భద్రా చలంలో శ్రీరాముల కళ్యాణోత్సవం నిర్వహించగా కార్యక్రమంలో దేవ నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాగిగా హాజరైన భక్తులకు దేవ నరేష్ అన్న ప్రసాద వితరణ గావించారు. దేవ ట్రస్టు ద్వారా కోటి మందికి అన్నదానం చేయాలన్న సంకల్పంతో కోవిడ్ విపత్తు సమయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రతియేటా మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంకి పాదయాత్రగా వెళ్లిన భక్తులకు నల్లమల అడవిలో దేవాట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే భద్రాచలంలో కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవానరేష్ మిత్ర బృందం హరినాథ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫోర్స్ జాతీయ కో ఆర్డినేటర్ మహేష్ బాబు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగప్ప, గోపాల్, యువజన రాష్ట్ర అధ్యక్షులు మంజునాథ్ జగన్ తదితరులు పాల్గొన్నారు.


అన్నదానంనిర్వహిస్తున్న దేవానరేష్

## కంది,వేరుశెనగ పంటలను పరిశీలించిన అధికారులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఏ.నారాయణపురం పంచాయితీ నా గిరెడ్డి పల్లిలో రైతులు వేసిన కంది,వేరుశెనగ పంటలను ఏడిఏ రవి,ఏఓ శశికళ పరిశీలించారు. మంగళవారం పంచా యితీలోని రైతు సేవ కేంద్రాలను తనిఖీ చేసి సేవ కేంద్రాల్లో ఈ పంట నమోదు కార్యక్రమాని పరిశీలించి రైతులతో కలసి ఈకేవైసి ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కంది పంటల్లో లద్ద పురుగును గమనించిన అధికారులు లద్దె పురుగు నివారణ కోసం 50 శాతం ఈసి 1.25 మిల్లీలీటర్లు అన్‌ఫేట్ ఒక గ్రామ్ ఒక లీటర్ నీటీలో కలిసి ఉదయం కాని సాయంత్రం కాని పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంల ఏఈఓ మురళికృష్ణ, రైతు సేవ కేంద్ర సిబ్బంది నాగల తా,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.


రైతులు వేసిన కంది పంటను పరిశీలిస్తున్న అధికారులు

## రూరల్ గ్రామ పంచాయితీలో విప్లవంలా స్వచ్చత హి సేవ

అనంతపురం రూరల్, సెప్టెంబర్17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామ పంచాయితీలో సర్పంచులు, ఎంపిటిసిల ఆధ్వర్యంలోపంచాయితీ కార్యదర్శులుముత్యాలరెడ్డి, అశోక్‌బాబు, మహేశ్వర్‌రెడ్డి,ప్రేమ్‌కు మార్,హిద యతుల్లా, మహమ్మద్‌రఫి, సర్దార్‌వలి, నరసింహరెడ్డి,మల్లికార్జునరెడ్డి విప్ల వంలా స్వచ్చత హీ సేవ కార్యక్రమం నిర్వహించిపారిశుధ్యంపై అవగాహన కల్పించి గ్రామాల్లో విద్యార్థులతోర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ,శ్రమదాన కార్యక్ర మాలు నిర్వహించారు. తడి చెత్త,పొడి చెత్త ఏవిధంగా వేరు చేయాల్లో చేసి చూపించారు. అనంతరం మెడికల్ క్యాపులు నిర్వహించి పారిశుధ్య కార్మికు లకు,వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కార్మికులు,మెడికల్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,అంగన్‌వాడి సిబ్బంది,గ్రామసమైఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


స్వచ్చత హీ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## మిరప పంట దిగుబడి పెంచుతున్న గ్రాసియా..

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 17ప్రభాతవార్త

మిరప పంట కోసం 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్ధవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. మిరప పంటలో 15-25 రోజుల దశలలో గ్రాసియాను పిచికారి చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది. రైతులు గ్రాసియాను మ ఉందుగానే ఉపయోగించడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తున్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులలో 71 శాతం మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ ఆగ్రోవెట్ వారి గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు.

## 11 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

### - రూ.2,58,330 నగదు, 2 కార్లు, 4 బైకులు స్వాధీనం

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం ఎస్పి పి.జగదీష్ ఉత్తర్వుల మేరకు, అనంతపురం సబ్ డివిజన్ పోలీసు అధికారి ప్రతాప్ ఆదేశాల మేరకు అనంతపురం 2 టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌ఎం.శ్రీకాంత్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి మంగళవారం అనంతపురం టౌన్‌లో హౌసింగ్ బోర్డులోని బయలు ప్రదేశంలో గల కంప చెట్లల్లో పేకాట ఆడుతున్న 11 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2,58,330 రూపాయల నగదు, 2 కార్లు, 4 బైకులు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

## - అధైర్యపడకండి అండగా ఉంటా

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : అధైర్యపడకండి అన్ని విధాలా అండగా ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను మంగళవారం మాజీ మంత్రి పల్లె పరామర్శించారు. మండలంలోని వేమారెడ్డిపల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పీట్ల నాగరాజు కుమారుడు మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మహేష్ మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళులు అరి ్పంచారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి కొంత మేర ఆర్థికసాయం చేశారు. అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న అంకే శ్రీనివాసులు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. మృతుని భార్య శివమ్మను ఓదార్చి ఆర్థికసాయం అందచేశారు. అనంతరం సీనియర్ నాయకుడు బొడ్డు జయన్న సోదరి, నీళ్ళ క్రిష్ణమూర్తి భార్య సరస్వతమ్మ మృతి చెంద డంతో వారి ఇంటికి వెళ్లి ఆమె భౌతికకాయంపై పూలవాల లు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యు లను ఓదా ర్చారు. పల్లె వెంట మండల పార్టీ కన్వీనర్ జయ చంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంజినప్ప, టి ఎన్‌టియుసి నిజాం, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అరీ ఫ్, మైనార్టీ నాయకులు తు మ్మల మహబూబ్‌బాషా, జౌళి బాబా, లక్ష్మీ నారా యణరెడ్డి, చికెన్ షాను, మస్తానమ్మ, మీసేవ సుధాకర్, సాదీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


పీట్ల నాగరాజు కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న పల్లె

# మీ పిల్లలనైతే ఇలాగే చూసుకుంటారా..

## - ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ విజయభారతి

కదిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మీ పిల్లలనైతే ఇలాగే చూసుకుంటారా అంటూ గిరిజన గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్‌పై జాతీయ మానవ హక్కుల కమిషన్‌చైర్‌పర్సన్ విజయభారతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాల సమీపంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోధించే ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్నామని చైర్‌పర్సన్ దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. ఉడికి, ఉడకని అన్నం, కుళ్లిపోయిన కూరగాయలను చైర్‌పర్సన్ పరిశీలించారు. చీపుర్లు లేక పాఠశాల, హాస్టల్ అపరిశుభ్రంగా ఉండటంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ.. జిల్లా స్థాయి డిఇఓ, స్థానిక ఎంఈఓలు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఇంత అధ్వానంగా భోజనం వండి పెడుతున్నా అపరిశుభ్రంగా ఉన్నా మీరెందుకు తనిఖీలు చేసి చర్యలు తీసుకోలేదన్నారు. స్థానిక జిల్లా అధికారులు ఇచ్చే నివేదికను చూసి తాము తగు చర్యలు తీసుకుంటామని తెలి పారు. కార్యక్రమంలో ఆర్డిఓ వంశీకృష్ణ, డిఇఓ మీనాక్షి, తహశీల్దారు మురళీ కృష్ణ, ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు శ్రీనివాస నాయక్, కృష్ణ నాయక్, రవినాయక్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ విజయభారతి

## అమడగూరులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

అమడగూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు ఇందుకూరి సురేంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఆర్గానిక్ శరత్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఐ.రాము, సుబ్బిరెడ్డి, గంగులప్ప, తిప్పన్న, వెంకటనారాయణ, పురుషోత్తం, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.


చెత్త తొలగిస్తున్న దృశ్యం

## పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను తరలిరండి

అమడగూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్న మాజీ మంత్రి, తెలుగుదేశంపార్టీ పుట్టపర్తి నియోజకర వర్గం అధ్యక్షులు పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను మండల టిడిపి నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలకు మండలంలోని జెడ్‌పిటిసి, మాజీ ఎంపిపిలు, సర్పంచులు, గ్రామ, వార్డు మెంబర్లు, బూత్ కన్వీనర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.


టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి

## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన కదిరి డిఎస్పీ

కదిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

కదిరి సబ్ డివిజన్ పోలీసు అధికారిగా బాధ్యతలు తీసుకున్న శివన్న నారాయణస్వామి మంగళవారం సత్యసాయి జిల్లాకేంద్రంలోని ఎస్పి కార్యాలయంలో ఎస్పి వి.రత్నను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు సబ్ డివిజన్‌పరిధిలోని పాత కేసుల పూర్వపరాలను తెలుసుకుని వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని గంజాయి విక్రయాలు లేకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ డిఎస్పీకి సూచించారు.



ఎస్పీకి పూల మొక్కను అందజేస్తున్న డిఎస్పీ

# ఘనంగా ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలను మంగళవారం బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, రూరల్ అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో మోడి పేరుమీద అర్చనలు చేయించారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండి నూరేళ్ల జీవించాలని ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ వుండాలని భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని వారు ఆకాంక్షించారు. పట్టణంలోని బ్లడ్ సేవ సమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు వై.హరీష్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, బిజెపి తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ రంగనాథరెడ్డి, ఓబిసి మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ రామాంజినేయులు, పట్టణ కార్యదర్శి కృష్ణమోహన్, రూరల్ ప్రధాన కార్యదర్శి శేషారెడ్డి, ఓబిసి జిల్లా నాయకులు చెన్న రంగ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అమరవాణి, పద్మ, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మండల శివ, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకంబగిరి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవరాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు భీమలింగేశ్వర్‌రెడ్డి, నాగలింగ, సీనియర్ నాయకులు కేశవ, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

## కోనఉప్పలపాడులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్ప లపాడు గ్రామ పంచాయతీలో మంగళవారం సర్పంచు మార్క్ రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని సచివాలయం సిబ్బంది తెలిపారు. విద్యార్థి లతో ప్లకా ర్డులు చేతబూని బ్యానర్లను ఏర్పాటు చేసుకుని స్వచ్ఛతపై గ్రామ వీదుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, రామాంజినేయులు, రామకృష్ణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని నిట్టూరు రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ సందర్శించారు. ఈ పంటకు సంబంధించిన ఈకెవైసి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ పంట నమోదు పూర్తి అయిన రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని సూచించారు. ఈకెవైసి చేయించుకుంటే ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి వుంటారన్నారు. రైతులు వేసిన పంటల నమోదు చేస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌బాబు ఆచారి, మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష, గ్రామ వ్యవసాయఅధికారి ఫయాజ్, నిట్టూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.


ఈకెవైసిని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

## యాడికిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ప్రారంభం

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులతో స్వచ్ఛత హీ సేవా కార్డులను చేతబూని స్వచ్ఛత యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కోనరోడ్డు, తహశీల్దార్ కార్యాలయం, చింతవనం ఆంజనేయస్వామి దేవాలయం, వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా గాంధీ కూడలి వరకు నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని 15 రోజులు ముందుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఓ ఓబులమ్మ, డిపిఓ ప్రభాకర్‌రావు, మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## యల్లనూరు ఎస్ఐగా శ్రీరామ్‌ప్రసాద్

యల్లనూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

యల్లనూరు మండల ఎస్ఐగా శ్రీరామ్‌ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గిరిబాబు బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి బదిలీపై వచ్చిన శ్రీరామ్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.


ఎస్ఐ శ్రీరామ్‌ప్రసాద్

## 20 నుండి ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాపోటీలు

పుట్లూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 20,21తేదీల్లో కబడ్డీ, ఖోఖో, యోగ, చెస్, బ్యాడ్మింటన్, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో అండర్-14, అండర్-17 విభాగాల్లో మండలంలోని ఉన్నత పాఠశాల బాలబాలికలకు పుట్లూరు జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల ఎంఇఓ-1 శ్రీదేవి, ఎంఇఓ-2 ప్రేమ్‌కుమార్, పిడిలు తెలిపారు.


మాట్లాడుతున్న ఎంఇఓ

## చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలుపరచాలి

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మకు చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యాడికి చేనేత కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. కంద్ర ప్రభుత్వం చేనేతలకు ఏటా 5 వేల కోట్లు, రాష్ట్ర బడ్జెట్‌లో ఏటా 1000 కోట్లు కేటాయించాలని చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని నేత కార్మికులకు ముద్రలోన్లు ఇవ్వాలని చేనేత కుటుంబానికి వెంటనే నేతన్న నేస్తం అమలు చేయాలని, ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాయకుంట్ల మోహన్, జిల్లా అధ్యక్షులు బషీక్‌అహ్మద్, చేనేత కార్మికులు సంజీవులు, మురళీకృష్ణ, శ్రీనివాసులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందచేస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

## సర్పంచు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

యల్లనూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో మంగళవారం సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యతపై మరుగుదొడ్ల ఆవశ్యకత పర్యావరణ పరిరక్షణ తదితర వాటిపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ప్రారంభం

యల్లనూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు ఆధ్వర్య ంలో విద్యా ర్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ప్రాధా న్యత, మరుగుదొడ్ల ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ, తదితర వాటిని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, తదితర ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. మండలంలోని పలు పంచాయతీల్లో కూడా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో తడి, పొడి చెత్తపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హెచ్ఎం రత్నమ్మ, పాఠశాల ఉపాధ్యాయ, పంచాయతీ కార్యదర్శి గీత, ఎఎన్ఎం, మహిళా పోలీసు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి గిరీష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన కావలి గిరీష్ కుటుంబ సభ్యులు సునీత, అక్షయ, అక్షర, ఆరోగ్య సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.


వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

పట్టణంలోని నంద్యాలరోడ్డులో సోమవారం సాయంత్రం లారీ, మోటర్‌సైకిల్ ఢీ కొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన సాదిక్ అనే వ్యక్తి అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మంగళవారం రూరల్ అప్‌గ్రేడ్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు.

## మంత్రి సంధ్యరాణిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించం

### టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే అనిల్‌కుమార్

.శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సం ధ్య రాణిపై అసత్య ప్రచారాలు చేస్తే సహిం చేది లేదని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే అనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆ యన పత్రికాప్రకటన విడుదల చేస్తూ మంత్రి సంధ్యరాణి తనయుడు తన పుట్టిన రోజు వేడుకలు విజయవాడలోని గురునానక్ కాలనీలోని తన సొంత నివాసంలో జరుపుకున్నారు. అయితే కొందరు ఉద్దేశ్య పూర్వకంగా వక్రీకరిస్తూ జన్మదిన వేడుకలు తిరుమల తిరుపతి దేవస్థానంపై జరిగిందని అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాలని హెచ్చరించారు.


సాకే అనిల్‌కుమార్

## ఉపాధి కొరకు యూత్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయండి

కదిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సత్యసాయి జిల్లా ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ ఉపాధిలేక అనేక మంది గిరిజనులు పనుల కోసం కేరళ రాష్ట్రం వెళ్లి జీవనం సాగిస్తున్నారని, వలసల నివారణకు వెనుకబడిన ప్రాంతమైన కదిరిలో యూత్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌చైర్మన్ విజయభారతికి ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌నాయక్ వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం కదిరి ప్రాంతంలో పర్యటనకు వచ్చిన జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ విజయభారతి దృష్టికి కదిరి ప్రాంత సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. గిరిజనుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ వీలైనంత త్వరగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.


చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

## వ్యక్తి అరెస్ట్ - కర్ణాటక మద్యం స్వాధీనం

అమడగూరు. సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అక్రమంగా కర్ణాటక మద్యం తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట నారాయణ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లమాడ సిఐ నరేందర్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణ వివరాలు వెల్లడించారు. కదిరి పట్టణానికి చెందిన షేక్‌బాబావలిని అనే వ్యక్తి కర్ణాటక నుండి అక్రమంగా మద్యాన్ని తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు మండలంలోని వెంకటనారాయణపల్లి క్రాస్ బాబావలిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 192 మద్యం టెట్రా ప్యాకెట్లు, మద్యం ప్యాకెట్లతో పాటు ఆటోను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ సూర్యనారాయణ, కానిస్టేబుళ్లు విజయ్‌కుమార్, జబీవుల్లా పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

